RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 376 పేజీలు : 5 వెల: రూ : 2 గురువారం, 6- జూన్ 2024

## ప్రపంచ దేశాల నుంచి ప్రధాని మోదీకి శుభాకాంక్షల వెల్లువ..

వాస్తవ తెలంగాణ న్యూస్ : కేంద్రంలో ఎన్డీయే హ్యాట్రిక్ విజయం సాధించింది. వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా పగ్గాలు చేపట్టబోతున్న నరేంద్ర మోదీకి దేశవ్యాప్తంగా.. అలాగే ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. వరుసగా మూడోసారి గెలిచినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ఇటలీ ప్రధాని జార్జియా మెలోని మంగళవారం అభినందనలు తెలిపారు. ఇటలీ, భారత్‌ల మధ్య సంబంధాలను మరింత పటిష్టం చేసేందుకు భారత ప్రభుత్వంతో కలిసి పని చేస్తూనే ఉంటానని ఆమె చెప్పారు. ప్రధాని మోదీ కూడా తన ఇటాలియన్ కౌంటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నారు.





## హైదరాబాద్‌లో వచ్చే 4 రోజులు వర్షాలు..



వాస్తవ తెలంగాణ న్యూస్ :రానున్న నాలుగు రోజుల పాటు నగరంలోని అన్ని మండలాల్లో ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హైదరాబాద్ అంచనా వేసింది. వాతావరణ శాఖ చెబుతున్న వివరాల ప్రకారం, జూన్ 8 వరకు చార్మినార్, ఖైరతాబాద్, కూకట్‌పల్లి, ఎల్‌బి నగర్, సికింద్రాబాద్, శేరిలింగంపల్లిలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు, ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. తెలంగాణ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని ఆ శాఖ ఎల్లో అలర్ట్ ప్రకటించింది. మంగళవారం తెలంగాణలోని ములుగు, మంచిర్యాల, పెద్దపల్లి, జగిత్యాల, నిజామాబాద్, హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో వర్షపాతం నమోదైంది.

## చరిత్ర సృష్టించిన చాంగే-6..



### భూమికి బయల్దేరిన చైనా లూనార్ ప్రోబ్ 25న ఇన్నర్ మంగోలియాలో దిగే అవకాశం

బీజింగ్, జూన్ 4: చంద్రుని ఆవలి భాగం ఉపరితలాన్ని పరిశోధించేందుకు ఇటీవల చైనా ప్రయోగించిన 'చాంగే-6' లూనార్ ప్రోబ్.. అక్కడి నుంచి విజయవంతంగా భూమికి తిరుగు ప్రయాణమైంది. శాశ్వతంగా మన కంటికి కనిపించని ఆ చీకటి ప్రాంతం నుంచి మట్టి నమూనాలను తీసుకుని ఈ ప్రోబ్ బయలుదేరినట్టు చైనా జాతీయ ఖగోళ పరిశోధన సంస్థ (సీఎన్ఎస్ఏ) మంగళవారం ప్రకటించింది. చంద్రుని ఆవలి ప్రాంతంలో గత రెండు రోజులపాటు మట్టి నమూనాలను సేకరించిన చాంగే-6.. స్థానిక కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 7 గంటల 38 నిమిషాలకు చంద్రుని ఉపరితలం నుంచి బయల్దేరిందని, అక్కడ ఉన్న అత్యధిక ఉష్ణోగ్రతలను ఇది సమర్థంగా తట్టుకోగలిగిందని సీఎన్ఎస్ఏ పేర్కొన్నట్టు 'రాయిటర్స్' వార్తా సంస్థ వెల్లడించింది.

## మోదీకి వ్యతిరేకంగా ప్రజా తీర్పు.

### భావసారూప్యత పార్టీలు కలిసి రావాలి: ఖర్గే



న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని మోదీకి వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. నైతికంగా పరాజయం పొందినప్పటికీ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ఆయన వ్యవహరిస్తున్నారని విమర్శించారు. భావసారూప్యత కలిగిన పార్టీలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. బుధవారం ఢిల్లీలోని ఖర్గే నివాసంలో ప్రతిపక్షాల 'ఇండియా' బ్లాక్ సమావేశం జరిగింది. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు అవకాశాలు, కూటమి భవిష్యత్తు గురించి నేతలు చర్చించారు. కాగా, లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా కలసికట్టుగా పోటీ చేసిన ఇండియా కూటమిలోని భాగస్వాములంతా ఐక్యంగా ఉన్నారని ఖర్గే తెలిపారు. 'నిర్ణయాత్మకంగా ప్రధాని మోదీకి వ్యతిరేకంగా ఎన్నికల తీర్పు ఉంది. స్పష్టమైన నైతిక పరాజయం ఉన్నప్పటికీ, ప్రజల అభీష్టాన్ని తారుమారు చేయడానికి మోదీ నిర్ణయించుకున్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలకు కట్టుబడి ఉన్న అన్ని పార్టీలకు భారత కూటమి స్వాగతం పలుకుతోంది' అని అన్నారు. కూటమి పార్టీలు ఐక్యంగా, దృఢంగా ఎన్నికల్లో పోరాడాయని ఖర్గే ప్రశంసించారు. మరోవైపు ప్రతిపక్షాల 'ఇండియా' బ్లాక్ సమావేశంలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సహా కాంగ్రెస్ అగ్రనేతలు హాజరయ్యారు. తమిళనాడు సీఎం, డీఎంకే చీఫ్ ఎంకే స్టాలిన్, ఆ పార్టీ నేత టీఆర్ బాలు, జార%ండ్ సీఎం చంపాయ్ సోరెన్, జేఎంఎంకు చెందిన కల్పనా సోరెన్, ఎన్సీపీ-ఎస్పీ చీఫ్ శరద్ పవార్, ఆయన కుమార్తె సుప్రియా సూలే, ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్, రామ్ గోపాల్ యాదవ్, టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, శివసేన (యూబీటీ) నేతలు సంజయ్ రౌత్, అరవింద్ సావంత్, ఎన్సీ నేత ఒమర్ అబ్దుల్లా, సీపీఎం నేత సీతారాం ఏచూరి, సీపీఐ నేత డీ రాజా, ఆప్‌కు చెందిన సంజయ్ సింగ్, రాఘవ్ చద్దా తదితర నేతలు పాల్గొన్నారు.

## 2024 లోక్‌సభ ఎన్నికలు.. 'నోటా'కు 63,72,220 ఓట్లు




న్యూఢిల్లీ : 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు పూర్తిస్థాయిలో వెలువడ్డాయి. అయితే ఈ ఎన్నికల్లో నోటా(నన్ ఆఫ్ ది ఎబౌ)కు 63,72,220 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. అత్యధికంగా బీహార్ రాష్ట్రంలో 8,97,323 ఓట్లు నోటాకు పడినట్లు పేర్కొన్నారు. ఆ తర్వాత ఉత్తరప్రదేశ్‌లో 6,34,971 ఓట్లు, మధ్యప్రదేశ్‌లో 5,32,667 ఓట్లు, పశ్చిమ బెంగాల్‌లో 5,22,724 ఓట్లు, తమిళనాడులో 4,61,327 ఓట్లు, గుజరాత్‌లో 4,49,252 ఓట్లు, మహారాష్ట్రలో 4,12,815 ఓట్లు, ఆంధ్రప్రదేశ్‌లో 3,98,777 ఓట్లు, ఒడిశాలో 3,24,588 ఓట్లు నోటాకు పోలయ్యాయి. 2019 ఎన్నికల్లో నోటాకు పోలైన ఓట్లు 65,22,772. ఈ ఎన్నికల్లో ఆ సంఖ్య రెండు లక్షలకు తగ్గింది. ఆ ఎన్నికల్లోనూ బీహార్‌లోనే అత్యధికంగా 8,16,950 ఓట్లు నోటాకు పోలయ్యాయి. ఈ సార్వత్రిక ఎన్నికలలో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో బీజేపీ సిట్టింగ్ ఎంపీ అభ్యర్థి శంకర్ లాల్వానీ అత్యధిక మెజారిటీలో చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. ఆయన తన ప్రత్యర్థిపై 11 లక్షల 75 వేల 92 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఓట్ల మెజారిటీలోనే కాదు అత్యధిక నోటా ఓట్లు పోలైన నియోజకవర్గంగా కూడా ఇండోర్ రికార్డుల్లో నిలిచింది. ఇక్కడ నోటాకు అత్యధికంగా 2.18 లక్షల ఓట్లు పోలయ్యాయి. ఇండోర్‌లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన అక్షయ్ కాంతి బామ్ చివరి నిమిషంలో నామినేషన్ విత్‌డ్రా చేసుకుని పార్టీకి షాక్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో నోటాకు ఓటు వేయాలని ప్రజలకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది.

## ముగిసిన ఎన్డీఏ కూటమి సమావేశం. ప్రభుత్వ ఏర్పాటుపై కీలక చర్చ.



ఢిల్లీలోని నరేంద్ర మోదీ నివాసంలో ఎన్డీయే కూటమి సమావేశం ముగిసింది. లోక్‌సభ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ప్రభుత్వ ఏర్పాటుపై కూటమి పార్టీలు సుదీర్ఘంగా చర్చించాయి. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, సీనియర్ నేతలు అమిత్‌షా, నితిన్ గడ్కరీ ఈ భేటీకి హాజరయ్యారు. కూటమి పార్టీల తరఫున జేడీయూ నుంచి నితీశ్ కుమార్, తెలుగుదేశం పార్టీ నుంచి చంద్రబాబు నాయుడు, జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ప్రభుత్వ ఏర్పాటుపైనా ముఖ్య నేతలంతా చర్చించారు. ఎన్నికల ఫలితాలపై పాటుగా తాజా రాజకీయ పరిస్థితులపై నేతలు చర్చించారు. మరోవైపు.. రాష్ట్రపతిని కలిశారు ఎన్డీఏ పక్ష నేతలు. రాష్ట్రపతిని కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరారు. ఇక జూన్ నెల 8న కర్తవ్య పథ్‌లో ప్రధానిగా మూడోసారి ప్రమాణస్వీకారం చేయనున్నారు నరేంద్ర మోదీ. నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (%చీణూ%) సమావేశంలో నరేంద్ర మోడీని ప్రధానమంత్రి అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఎన్డీయే భేటీ అనంతరం ప్రధాని అభ్యర్థిగా నరేంద్ర మోదీనే ఖరారైన సంగతి తెలిసిందే. నిజానికి మంగళవారం (జూన్ 4) లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఎన్డీయే కూటమి ఖాతాలో 293 సీట్లు వచ్చాయి. కాగా, భారత కూటమి 234 సీట్లతో సరిపెట్టుకుంది. అయితే ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత 24 గంటల పాటు ప్రభుత్వంపై ఉత్కంఠకు తెరపడింది. ఎన్డీయే కూటమి సమావేశం బుధవారం (జూన్ 5) జరిగింది. బీజేపీ సహా 16 పార్టీల నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తీర్మానం చేశారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వ ప్రజా సంక్షేమ విధానాల వల్ల గత 10 ఏళ్లలో 140 కోట్ల మంది భారత పౌరులు దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. చాలా సుదీర్ఘ విరామం తర్వాత, దాదాపు 6 దశాబ్దాల తర్వాత, భారతదేశ ప్రజలు వరుసగా మూడోసారి సంపూర్ణ మెజారిటీతో బలమైన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు.

## ఎన్ని అవమానాలు ఎదురైనా దృఢంగా నిలబడ్డావ్..



### రాహుల్‌పై ప్రియాంక ఎమోషనల్ పోస్ట్

లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తప్పాయి. బీజేపీ 'అబ్‌కీ బార్ చార్‌సౌ పార్' నినాదం ఫలించలేదు. ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి కేవలం 292 సీట్లతోనే సరిపెట్టుకుంది. ఈ ఎన్నికల్లో ఎన్డీయేకి ఇండియా కూటమి గట్టి పోటీ ఇచ్చింది. ఎవరూ ఊహించని విధంగా 234 సీట్లను కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల ఫలితాలపై ప్రియాంక గాంధీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు రాహుల్‌ను కొనియాడుతూ ఎక్స్ వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'వారు (బీజేపీని ఉద్దేశిస్తూ) నిన్ను ఎంతగానో అమవానించినా, అవహేళన చేసినా.. ఏం చేసినా సరే దృఢంగా నిలబడ్డావ్. అవరోధాలు ఎదురైనప్పుడు కూడా వెనక్కి తగ్గలేదు. నీ నమ్మకాన్ని ఎంతగా అవమానించినా విశ్వాసాన్ని కోల్పోలేదు. నీపై ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా సత్యం కోసం నీ పోరాటాన్ని ఆపలేదు. ప్రతి రోజూ నీపై కోపం, ద్వేషం పంచినా దాన్ని నీ దరి చేరనీలేదు. ప్రేమ, దయతో నిజం కోసం పోరాడావు. ఇది వాళ్లందరికీ ఇప్పుడు అర్థం అవుతుంది. నువ్వు మాలో అందరికంటే ధైర్యవంతుడివని మాకు తెలుసు. నీకు సోదరిగా ఉన్నందుకు గర్వపడుతున్నాను' అంటూ ఎమోషనల్ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ప్రియాంక ట్వీట్ ఆకట్టుకుంటోంది.

## తెలంగాణ గ్రూపు1 ప్రిలిమ్స్ పరీక్ష వాయిదాకు హైకోర్టు నో..

### జూన్ 9న యథావిధిగా పరీక్ష



హైదరాబాద్, జూన్ 5 , వాస్తవ తెలంగాణ న్యూస్ : తెలంగాణలో జూన్ 9న జరగాల్సిన గ్రూపు1 ప్రిలిమ్స్ పరీక్ష వాయిదా వేయడానికి హైకోర్టు మంగళవారం (జూన్ 4) నిరాకరించింది. గ్రూప్ 11 ప్రిలిమినరీ పరీక్ష వాయిదా వేయాలని కోరుతూ ఇద్దరు అభ్యర్థులు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. జూన్ 9న ఇంటెలిజెన్స్ బ్యూరోలో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ పోస్టులకు రెండో స్క్రీనింగ్ పరీక్ష ఉన్నందున, ఈ పరీక్షకు అర్హత సాధించిన ఎం గణేష్, భూక్య భరత్ అనే ఇద్దరు అభ్యర్థులు గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను వాయిదా వేయాలని ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ రిట్ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తీక్.. పిటిషన్‌ను కొట్టివేసి, గతంలో ప్రకటించిన షెడ్యూల్‌ను ఖరారు చేయాలని పేర్కొన్నారు. ఇప్పటికే పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయినందున ఈ దశలో నిర్ణయం తీసుకోలేమని విచారణ సందర్భంగా కోర్టు వ్యాఖ్యానించింది. మెజారిటీ అభ్యర్థుల ప్రయోజనం కోసం పరీక్షను వాయిదా వేయలేమని స్పష్టం చేసింది. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న 4.3 లక్షల మంది అభ్యర్థుల్లో 2,75,300 మంది అభ్యర్థులు మంగళవారం ఉదయం 10 గంటలలోపు తమ హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని కమిషన్ తరపు న్యాయవాది తెలిపారు. ఇద్దరు అభ్యర్థుల సౌలభ్యం కోసం గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను వాయిదా వేయడం వల్ల 4 లక్షల మందిపైగా ప్రతికూల ప్రభావం పడుతుందని వాదించారు. గ్రూప్-1 పరీక్షల షెడ్యూల్‌ను చాలా ముందుగానే ప్రకటించారని పేర్కొన్న న్యాయవాది ఈ వాదనను హైకోర్టు

# రామంతపూర్ లో టిడిపి శ్రేణుల సంబరాలు





**-టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసిన అభిమానులు**

రామంతపూర్, జూన్ 5( వాస్తవ తెలంగాణ ): ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ, ఘనవిజయం సాధించడంతో రామంతపూర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు టపాకాయలు పేల్చి, స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నేతలు ఎన్డీఏ కూటమికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి లో టిడిపి జాతీయ అధ్యక్షులు ప్రధాన పాత్ర పోషించడం పట్ల వారు వర్షం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రివర్గంలో ఐదు మంత్రి పదవులు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో టిడిపి పోటీ చేస్తారని చంద్రబాబు ప్రకటించడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశా-రు. ఈ కార్యక్రమంలో బుర్రమహేందర్ ముది రాజ్, గోపాల్, నడిగొట్టి చంద్రం ,అజస్, కొట్టాల బాల్ రాజ్ , బుర్ర నరసింహ, లక్ష్మణ్, రమేష్, శివ, చందర్ నాయుడు, అనసూయ తదితరులు పాల్గొన్నారు.



# ఈటెల అత్యధిక మెజార్టీ సాధించడం, మోడీ హ్యాట్రిక్ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం పట్ల బీజేపీ శ్రేణుల హర్షం





**-చిలుకా నగర్ డివిజన్ లో బిజెపి నేతల సంబరాలు**

చిలుకా నగర్, జూన్ 5( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ నియోజకవర్గం చిలుకా నగర్ డివిజన్ లో పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో మల్కాజిగిరి పార్లమెంట్ లో ఎంపీ గా ఈటల రాజేందర్ భారీ మెజారిటీతో బీజేపీ విజయదుందుబి మోగించి, దేశంలో కూడా బీజేపీ భారీ మెజారిటీ సీట్లలో గెలిచి మూడవసారి హైట్రిక్ ప్రధానమంత్రి గా నరేంద్ర మోడీ ప్రధానమంత్రి గా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా చిలుకా నగర్ డివిజన్ బీజేపీ నేతలు టపాసులు పేల్చి, రంగులు చల్లుకుని,మిఠాయిలు పంచుకొంటూ ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కంచర్ల భరత్ రెడ్డి,గొనె శ్రీకాంత్,రాజేష్,రామరాజు యాదవ్,కొండల్ రావు,గొనె అంజయ్య, స్వామి యాదవ్,సతీష్ యాదవ్,విఠల్, అరవింద్ రెడ్డి,వంశీ,పుష్పాల వెంకటేష్, దూత సాయి,అశోక్ కుమార్, వివిధ మోర్చా అధ్యక్షులు,మహిళ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఈటల రాజేందర్ ను సన్మానించిన బిజెపి సీనియర్ నాయకులు గడ్డం సాయికిరణ్





రామంతపూర్, జూన్ 5( వాస్తవ తెలంగాణ ): మల్కాజ్ గిరి ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఈటల రాజేందర్ ను ఉప్పల్ నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులు గడ్డం సాయికిరణ్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు గడ్డం సాయి కిరణ్ మాట్లాడుతూ ఈటెల రాజేందర్ గెలుపు మల్కాజ్గిరి అభివృద్ధికి మలుపు అని పేర్కొన్నారు. బీసీల బిడ్డగా ఎన్నో ఉద్యమాలకు అండగా నిలిచిన ఈటల రాజేందర్ ను మల్కాజ్గిరి పార్లమెంట్ ప్రజలు ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈటెల రాజేందర్ స్థానికుడి కాదని దుష్ప్రచారం చేసిన నేతలకు ఆయన గెలిపి తగిన సమాధానం చెప్పిందన్నారు. కేంద్ర మంత్రివర్గంలో ఈటల రాజేందర్ కు చోటు కల్పించాలని బిజెపి అధిష్టాన వర్గానికి గడ్డం సాయికిరణ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాగి వెంకట్ రెడ్డి, హనుమంతరావు, గడ్డం వెంకట సాయి హబ్సిగూడ నాయకులు పాల్గొన్నారు.

# ఖాళీ స్థలంలో చెత్త తొలగించి ఫెన్సింగ్ వేయించాలి





**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి**

ఉప్పల్, జూన్ 5 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ భరత్ నగర్ లొని కల్లు కాంపౌండ్ ఎదురుగా ఉన్న కాళీస్థలంలో చెత్త తొలగించి స్థలానికి ఫెన్సింగ్ వేయించాలని స్థానికులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి కి విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్తవేయకుండా తగుచర్యలు తీసుకుంటామన్నారు , చెత్తను రొడ్లపై వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను సూచించారు ,ఖాళీ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వెయ్యాలని అయన అధికారులను అదేశించారు. సుమారు వంద గజాల స్థలం వుందని ,ఇందులో ప్రత్యేకంగా కమ్యూనిటీ హల్ నిర్మించాలని స్థానికులు సుచించారు. కబ్జా చేసిన స్థలాన్ని కాపాడాలని స్థానికులు విన్నవించారు. దీనిపై ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి కి విన్నవించటంతో సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నేతలు ఆకుల మహేందర్ ,పిల్లి నాగరాజు ,నిరంజన్ చారి ,మేకల సర్వ రెడ్డి ,సుక్క కిరణ్ ,రంగా భాస్కర్ గౌడ్ ,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత పార్టీని మోసం చేసిన బిఆర్ఎస్ మండల నాయకులు : మండల వైస్ ప్రెసిడెంట్ రతన్ లాల్



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : కేంద్రంలో బిజెపి మరియు కాంగ్రెస్ పార్టీలకు ప్రభుత్వం ఏర్పాటుకు అవసరం అయిన సంఖ్యా బలం లేకపోవడంతో ప్రాంతీయ పార్టీలపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొందని రామయిపల్లి బిఆర్ఎస్ మండల పార్టీ వైస్ ప్రెసిడెంట్ పోకల్ కార్ రతన్ లాల్ పేర్కొన్నారు. ఇదే విషయాన్ని గత కొన్ని రోజులుగా బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎన్నో సభల్లో విడమరచి మరీ చెప్పారని, బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ప్రజలు కొన్ని సీట్లు ఇస్తే కేంద్రంలో ఏర్పడబోయే ప్రభుత్వంలో మనం కీలక భూమిక పోషించి తద్వారా తెలంగాణ రాష్ట్రానికి పెద్ద ఎత్తున నిధులు తేవడం కాని, సంక్షేమ పథకాలను అందించడం కాని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇంకా అభివృద్ధి చేసుకోవడం జరిగేది వాస్తవం అని తెలియజేశారు . కాని, మరో పక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 16 ఎంపి సీట్లు తెలుగుదేశం పార్టీకి, 14 సీట్లు బీహార్లో జెడీయు పార్టీకి ప్రజలు ఇవ్వడం ద్వారా ఇప్పుడు కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడాలంటే చంద్రబాబు మరియు నితీష్ కుమార్ ల మద్దతు కీలకం కానుంది, తద్వారా ఏపీకి, బీహార్‌కు భవిష్యత్తులో భారీ ఎత్తున నిధులు మరియు పెట్టుబడులు రానున్నాయి. కాంగ్రెస్ పార్టీకి 8 సీట్లు వచ్చినంత మాత్రాన ఆ పార్టీ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే స్థితిలో లేదు, అలాగే బిజెపి పార్టీకి వచ్చిన 8 సీట్ల వల్ల ఒకవేళ కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడినా తెలంగాణ రాష్ట్రానికి జరిగే మేలు కొంచెమే. అదే బిఆర్ఎస్ పార్టీకి 4-5 ఎంపి సీట్లు వచ్చి ఉంటే ఇవాళ కేంద్రంలో కేసీఆర్ కూడా చంద్రబాబు మరియు నితీష్ కుమార్ లాగా కీలక భూమిక పోషించే అవకాశం ఉండేదని, తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకునే ఒక మంచి అవకాశాన్ని తెలంగాణ ప్రజలు కోల్పోయారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ఒక్క ఎంపి సీటు కూడా రాకుండా చేయడం ద్వారా తమ వేలితో తమ కన్నునే పొడుచుకునే పరిస్థితి కల్పించారని, ఏది ఏమైనా బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షమే, కేసిఆర్ ఎప్పుడూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే ఒక గొప్ప నాయకుడని బిఆర్ఎస్ మండల పార్టీ వైస్ ప్రెసిడెంట్ పోకల్ కార్ రతన్ లాల్ పార్టీ నాయకులు అన్నారు.

# భవిష్యత్ తరాలను కాపాడేవి మొక్కలు మాత్రమే.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నారాయణఖేడ్ జూనియర్ సివిల్ జడ్జి మరియు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీధర్ మందానికోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణాన్ని పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ నర్సారెడ్డి, అడ్వకేట్ భోజ రెడ్డి, చంద్రశేఖర రావు సంగమేశ్వర్ రెడ్డి, సాయిలు డిఎస్పి వెంకటరెడ్డి సిఐ శ్రీనివాస్ రెడ్డి ఎస్ఐ కోడ్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రస్తుతం మన-ము మొక్కలు నాటితే భవిష్యత్ తరాలకు కాపాడే విధంగా ఉంటాయని వారు తెలిపారు.

# ఏపీ అసెంబ్లీని రద్దు చేస్తూ గవర్నర్ నోటిఫికేషన్ జారీ



అమరావతి,వాస్తవ తెలంగాణ న్యూస్ : ఏపీ అసెంబ్లీని రద్దు చేస్తూ గవర్నర్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఆర్టికల్ 174 ప్రకారం మంత్రివర్గ సిఫార్సు మేరకు 15వ శాసనసభను రద్దు చేస్తూ నోటిఫికేన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితా ల్లో అధికార వైసీపీ ఘోర ఓటమిపాలు కావడంతో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మంగళవారం రాజీనామా పత్రాన్ని గవర్నర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం నాడు అసెంబ్లీని రద్దు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. 15వ శాసన సభకు ఏపీలో 2019 ఏప్రిల్ 11న ఎన్నికలు జరుగగా మే 23న ఫలితాలు వెలువడ్డాయి . ఈ ఫలితాల్లో వైసీపీ పార్టీ వైఎస్ జగన్ నాయకత్వంలో 175 సీట్లకుగాను 151 సీట్లు సాధించింది. దీంతో ఆయన మే 30 న ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 16వ శాసన సభకు భారత ఎన్నికల కమిషన్ రెండు నెలల ముందుగానే ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించడంతో గత నెల 13న ఎన్నికల జరుగగా ఈనెల 4న ఫలితాలను ప్రకటించారు. ఈ ఫలితాల్లో అధికార వైసీపీ ఓటమి చెందగా సీఎం పదవికి జగన్ రాజీనామా చేశారు. 16వ శాసన సభ త్వరలో కొలువుదీర నున్నది.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 05 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :
జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కార్ గెలుపులో కీలక పాత్ర పోషించినందుకు జుక్కల్ నియోజకవర్గం శా-సనసభ్యులు తోట లక్ష్మీ కాంతారావు వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. రెండు సార్లు వరుసగా బీఆర్ఎస్ పార్టీ నుండి జహీరాబాద్ ఎంపీగా పనిచేసి, ఈసారి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన బి.బి పాటిల్ యొక్క సొంత నియోజకవర్గమైన జుక్కల్ లో మరియు సొంత ఊరిలో కూడా కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ఓట్లు రావడంతో.కాంగ్రెస్ పార్టీ పట్ల ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారి యొక్క చిత్తశుద్ధి మరియు సురేష్ షెట్కార్ గెలుపు కోసం తాను చేసిన కృషిని గురించి తెలుసుకొని ముఖ్యమంత్రి గారు, కాంగ్రెస్ పార్టీ పెద్దలు అభినందించారు. గత రెండు సార్లు (2014, 2019) జుక్కల్ లో మరియు బి.బి పాటిల్ సొంత ఊరిలో బీఆర్ఎస్ పార్టీకి మెజారిటీ రాగా. ఇప్పుడు ఈ రెండు చోట్ల కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ఓట్లు రావడంతో. ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారి వల్లే ఇది సాధ్యం అయ్యిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రశంసలు కురిపిస్తున్నారు



# నూతనంగా ఎంపికైన ఈటెల రాజేందర్ కి శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) తెలంగాణలో మంగళవారం వెలువడిన లోక్ సభ ఫలితాల్లో దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ మల్కాజిగిరి ఎంపీగా ఘన విజయం సాధించిన ఈటల రాజేందర్ ని కూకట్ పల్లి నియోజకవర్గ బీజేపీ బృందంతో బుధవారం శామీర్ పేట్ లోని ఈటల రాజేందర్ నివాసంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారిని శాలువతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతు గత రెండు నెలలుగా ఈటల రాజేందర్ విజయానికై శ్రమించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలతో పొలుచుకుంటే పార్లమెంట్ ఎన్నికలో కూకట్ పల్లి నియోజకవర్గంలో బీజేపీ పోలింగ్ శాతం పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో



నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ రాజకీయాలను శాసించే అవకాశం కోల్పోయిన తెలంగాణ ప్రజలు



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : కేంద్రంలో బిజెపి మరియు కాంగ్రెస్ పార్టీలకు ప్రభుత్వం ఏర్పాటుకు అవసరం అయిన సంఖ్యా బలం లేకపోవడంతో ప్రాంతీయ పార్టీలపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొందని కూచారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ పేర్కొన్నారు. ఇదే విషయాన్ని గత కొన్ని రోజులుగా బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎన్నో సభల్లో విడమరచి మరీ చెప్పారని, బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ప్రజలు కొన్ని సీట్లు ఇస్తే కేంద్రంలో ఏర్పడబోయే ప్రభుత్వంలో మనం కీలక భూమిక పోషించి తద్వారా తెలంగాణ రాష్ట్రానికి పెద్ద ఎత్తున నిధులు తేవడం కాని, సంక్షేమ పథకాలను అందించడం కాని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇంకా అభివృద్ధి చేసుకోవడం జరిగేది వాస్తవం అని తెలియజేశారు . కాని, మరో పక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 16 ఎంపి సీట్లు తెలుగుదేశం పార్టీకి, 14 సీట్లు బీహార్లో జెడియూ పార్టీకి ప్రజలు ఇవ్వడం ద్వారా ఇప్పుడు కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడాలంటే చంద్రబాబు మరియు నితీష్ కుమార్ గార్ల మద్దతు కీలకం కానుంది, తద్వారా ఏపీకి, బీహార్‌కు భవిష్యత్తులో భారీ ఎత్తున నిధులు మరియు పెట్టుబడులు రానున్నాయి. కాంగ్రెస్ పార్టీకి 8 సీట్లు వచ్చినంత మాత్రాన ఆ పార్టీ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే స్థితిలో లేదు, అలాగే బిజెపి పార్టీకి వచ్చిన 8 సీట్ల వల్ల ఒకవేళ కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడినా తెలంగాణ రాష్ట్రానికి జరిగే మేలు కొంచెమే. అదే బిఆర్ఎస్ పార్టీకి 4-5 ఎంపి సీట్లు వచ్చి ఉంటే ఇవాళ కేంద్రంలో కేసీఆర్ కూడా చంద్రబాబు మరియు నితీష్ కుమార్ లాగా కీలక భూమిక పోషించే అవకాశం ఉండేదని, తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకునే ఒక మంచి అవకాశాన్ని తెలంగాణ ప్రజలు కోల్పోయారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ఒక్క ఎంపి సీటు కూడా రాకుండా చేయడం ద్వారా తమ వేలితో తమ కన్నునే పొడుచుకునే పరిస్థితి కల్పించారని, ఏది ఏమైనా బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షమే, కేసిఆర్ ఎప్పుడూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే ఒక గొప్ప నాయకుడని బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ అన్నారు.

# తూప్రాన్ లో భారీ విజయోత్సవ ర్యాలీ





వారి బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించుకున్న శ్రేణులు: తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షులు భూమన్న గారి జానకిరామ్ గౌడ్ తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో రఘునందన్ రావు భారీ మెజారిటీతో విజయం సాధించారు మోడీ మూడోసారి ప్రధాని కావాలని యువత విద్యార్థులు బిజెపి కార్యకర్తలు భారీ ఎత్తున కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి రఘునందన్ రావు ని భారీ మెజారిటీతో గెలిపించారు అని ఈ సందర్భంగా బుధవారం రోజున తూప్రాన్ పట్టణ%శీ%లో విజయోత్సవ భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం పలు వీధుల్లో బాణా సంచాల పేల్చి ఆనందాన్ని వ్యక్తం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షులు జానకిరామ్ గౌడ్ ,యువజన విభాగం అధ్యక్షులు చిన్న లింగ్ కార్తీక్ గౌడ్,మున్సిపల్ నాయకులు పోతురాజు నాగరాజు , శరత్ , గట్టు అమర్ ,నరసింహారెడ్డి మధుసూదన్,మన్నే సాయి,సిద్ధిరాములు యాదవ్ ,మహేష్ గౌడ్ కార్తీక్ గౌడ్, రవి గౌడ్ ,పృథ్వీ గౌడ్, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఈటెల రాజేందర్ కూ శుభాకాంక్షలు తెలిపినా చైర్మెన్ చంద్రారెడ్డి,నాగారం బిజేపి నాయకత్వం.





కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ : మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ. లోక్ సభ ఎన్నికలలో భారీ మెజారిటీ తొ మేడ్చల్ మల్కాజిగిరి ఎంపి గా గెలిచినా సంధర్భంగా నాగారం మున్సిపాలిటీ చైర్మెన్ చంద్రారెడ్డి, నాగారం బిజెపి నాయకత్వం . ఈటెల రాజేందర్ నీ శలువతో సన్మానించి, పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నాగారం మున్సిపాలిటీ చైర్మెన్ చంద్రారెడ్డి నాగారం బిజెపి నాయకత్వం,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలోని ప్రతి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తా బండి రమేష్

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) : తెలంగాణలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాల అనంతరం ఓటింగ్ సరళి పై బుధవారం బాలానగర్ లో ని పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించాన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 నెలల వ్యవధిలో జరిగిన అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ గణనీయమైన ఫలితాలు సాధించిందని ఇది ప్రతి కార్యకర్త గుర్తుంచుకోవాల్సిన విషయం అన్నారు అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంటు ఎన్నికల్లో 20 వేల ఓట్లు ఎక్కువ రావడం పై ఆయన కార్యకర్తల కృషిని అభినందించారు రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో నియోజకవర్గంలో అన్ని సీట్లను పార్టీ గెలుచుకునేలా ప్రణాళిక రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు నియోజకవర్గంలోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసా-న్నారు త్వరలో నియోజకవర్గ అభివృద్ధిపై కూకట్పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ను కలుస్తామన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద కేటాయించిన రూ 10 కోట్ల నిధులతో పనులను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు పార్టీపరంగా




బూత్ స్థాయి నుండి అన్ని కమిటీలను త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గాలి బాలాజీ, తూము వేణు , నాగిరెడ్డి, లక్ష్మణ్, యాదగిరి, విటల్ రెడ్డి, రాఘవేందర్, ఫణి కుమార్ ,మోహన్ రెడ్డి, తూము సంతోష్, పుష్ప రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, కుక్కల రమేష్, మేకల రమేష్, మధు గౌడ్, మొయినుద్దీన్, మల్లికార్జున్, రమాదేవి, రాధా, సంధ్య, శివ చౌదరి తదితరులు పాల్గొన్నారు

# సదాశివపేట మండల విద్యాధికారిగా నెనావత్ శంకర్డి అంజయ్య రిటైర్డ్



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా :దాశివపేట మండల విద్యాధికారి మే 31న సదాశివపేట పుల్కల్ మరియు చౌటకూరు మండలాల విద్యాధికారిగా 2016 నుండి పనిచేసిన దండు అంజయ్య పదవి విరమణ చేయడం జరిగింది. సదాశివపేట మండల విద్యాధికారిగా నెనావతి శంకర్ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల ప్రకారం నెనావత్ శంకర్ మండల విద్యా ధికారిగా నియమించడం జరిగింది. ఆయన ఫోన్ నెంబర్ 9948888502 ప్రస్తుతం ఆయన కోహేర్ మండల విద్యాధికారిగా మరియు ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్నారు. పుల్కల్ మరియు చౌటకూర్ మండల విద్యాధికారిగా ఎం.శంకర్ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశం ప్రకారం ఎం.శంకర్ పుల్కల్ మరియు చోటకూర్ మండల విద్యాధికారి నిర్మించడం జరిగింది. ఆయన ఫోన్ నెంబర్ 9676032129.ప్రస్తుతం ఆయన పుల్కాలు ఉన్నత పా-ఠశాల ప్రధానోపాధ్యాయులుగా మరియు కలిహేరు కంగ్టి, మరియు సిర్గాపూర్ మండల విద్యాధికారిగా పనిచేస్తున్నారు. 2016 నుండి మే 31 2024 వరకు సదాశివపేట పుల్కల్ మరియు చోటకుర్ మండలాల మండల విద్యాధికారి డి అంజయ్యకు అందరూ సహకరించి విద్యాభివృద్ధి కోసం మరియు బాల కార్మికులు బడి బయట పిల్లల్ని చేర్పించడానికి కృషి చేసిన అందరికీ ధన్యవాదాలు. ప్రింట్ మీడియా వారికి ప్రధానోపాధ్యాయులకు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులకు సీఆర్పీలకు ప్రత్యేక ధన్యవాదాలు.







# సంగారెడ్డి జిల్లాలో భూ అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తుల ఫారెస్ట్ ఎస్పి




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లాలో బెదిరింపులకు పాల్పడి భూములు ఆక్రమిస్తున్న వారిని అరెస్టు చేసినట్లు ఎస్పి రూపేష్ తెలిపారు. సంగారెడ్డి ఎస్పీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు మునిపల్లి మండలం, ఖమ్మం పల్లి గ్రామంలో నలుగురు వ్యక్తుల కిరాయి మనుషులతో కలిసి హైదరాబాద్కు చెందిన ఓ వ్యక్తి ప్లాట్లలో కడీలు తొలగించి చదును చేసినట్లు చెప్పారు. బాధితుల ఫిర్యాదు మేరకు వీరిని ఆర్ఎస్ చేసినట్లు ఎస్పి రూపేష్ తెలిపారు. ఇకనుంచి ఏ ఊర్లో అయినా భూ అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# రఘునందన్ రావు గెలుపుతో సదాశివపేట పట్టణంలో భారీ సంబరాలు



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా .సదాశివపేట పట్టణంలో మూడవసారి బిజెపి విజయం సాధించడం చరిత్ర రాసిన రోజున దేశవ్యాప్తంగా పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ బిజెపి గెలవడంతో పట్టణంలో బాణాసంచారలు స్వీట్స్ తో సంబరాలను బిజెపి నాయకులు కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తూ అదే విధంగా బిజెపి ఆదరించినటువంటి వారికి అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తోట చంద్రశేఖర్ పటేల్ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు శ్రీశైలం యాదవ్ శ్రీకాంత్ రాజ్ ఏరా నరసింహ గౌడ్ కనిగిరి కృష్ణ గౌడ్ ఎంకన్న పట్లోళ్ల సంగమేశ్వర్ శ్రీకాంత్ సారా కృష్ణ సంతోష్ సంగమేశ్వర్ రెడ్డి శ్రీనివాస్ రవి బిజెపి బిజెవైఎం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వాసవి దేవాలయంలో కృతిక నక్షత్ర వేడుకలు.



సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కృత్తికా నక్షత్ర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను చేశారు. మహిళలు సాంఘిక కుంకుమార్చన నిర్వహించి లలిత సహస్ర పారాయణం చదివారు. అనంతరం వాసవి మాత పల్లకి సేవ కార్యక్రమాన్ని జరిపించారు ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు అనంతకృష్ణ, కోశాధికారి జూలకంటి మల్లేశం కొంపల్లి విద్యాసాగర్ పాల్గొన్నారు.

# ఎంపీలకు కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన : నత్తి మల్లేష్ . భాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్

మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :మెదక్, మల్కాజ్ గిరి లోక్ సభ ఎన్నికలలో భారీ మెజారిటీ తొ గెలుపొందిన మేడ్చల్ మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్, మెదక్ జిల్లా ఎంపీ మాదవనేని రఘుమందన్ రావు లు ఇద్దరు భారీ మెజారిటీతో గెలిచినా సంధర్భంగా రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్, జిల్లా నాయకులు భాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ లు ఈటెల రాజేందర్ నీ , రఘునందన్ రావు నీ శలువతో సన్మానించి, పుష్ప గుచ్చం అందించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో నత్తి మల్లేష్ ముదిరాజ్, భాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ ,పలువురు బీజేపి నాయకులు పాల్గొన్నారు.



# పేద విద్యార్థులకు 20 శాతం ఉచితంగా సీట్లు ఇవ్వాలి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లాలో ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 20% సీట్లు ఉచితంగా ఇవ్వాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్ డిమాండ్ చేశారు. సంగారెడ్డి లోని సుందరయ్య భవన్లో జిల్లా కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో నిబంధనలు లేకుండా ఫీజుల మోత ఎక్కువ ఉందని వారు పేర్కొన్నారు. పుస్తకాల పేరిట దోపిడీ చేస్తున్నారని తెలిపారు. వీటన్నిటికీ మీ అరికట్టేందుకు ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆయన కోరారు.




# ఆలూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి, నాయకులు కార్యకర్తలకు ఓటరు దేవుళ్లకు కృతజ్ఞతలు తెలియజేసిన వీరభద్ర గౌడ్.



ఆలూరు జూన్ 05 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు నియోజకవర్గ ఉమ్మడి ఎన్ డి ఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రజాభిమాన నాయకులు, అందరి బాంధవులు వీరభద్ర గౌడ్ గారి ఆధ్వర్యంలో ఆలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ఓటరు దేవుళ్లకు కార్యకర్తలఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ ముక్యంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు కు, శ్రీమతి భువనేశ్వరి అమ్మ కి, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అచ్చం నాయుడుకు, నారా లోకేష్ బాబుకు, పవన్ కళ్యాణ్ కి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ,సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రేమతో, అభిమానంతో సైకిల్ గుర్తుపై తమకు ఓటువేసి గతంలో వైసీపీకి వచ్చిన అతిపెద్ద మెజార్టీని తగ్గించి సైకోను పారుదొలి సైకిల్ను ఆదరించి తమకు సహకరించిన ప్రతిఒక్కరికి మరియు ఓటరు మహాసేయులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా నేనున్నాను మిమ్ములను కాపాడుకుంటాను కావున ధైర్యంగా ఉండండి ప్రస్తుతం ఉండేది మన ప్రభుత్వం మన ప్రభుత్వము మనకు అండగా ఉంటుంది అభివృద్ధి బాటలో దూసుకుపోదాం ప్రతి కార్యకర్త నాయకుడు కృషిచేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి రాబోవు కాలంలో ఆదర్శవంతంగా నిలబడదాము అని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను అభిమానులను కాపాడుకోవాల్సిన బాధ్యత నాది నేను ఉన్నంతవరకు ఎవరికి ఎలాంటి ఆపద కలిగిన నాకు తెలియజేయండి నేను శక్తి వంచన లేకుండా కృషి చేసి మిమ్మల్ని అందరిని ఆదుకొని కాపాడుకుంటానని ఆయన అన్నారు. మనకు అభివృద్ధి ముఖ్యం ముఖ్యంగా వేదవతి ప్రాజెక్టు నిర్మాణం పనులను వెంటనే చేపట్టుటకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాళ్లు పట్టుకొని గాని నిధులను సమకూర్చి మన నియోజకవర్గ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ముఖ్యంగా తాగునీరు సాగునీరు కొరత లేకుండా వేదవతి నది జలాలను సద్వినియోగం చేసుకుందాం ప్రతి గ్రామంలో పాడి పంట ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండే విధంగా కాపాడుకుందామని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గ ఆరు మండలాల బి జె పి,జనసేన, మండల కన్వీనర్ అశోక్ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు బెంగళూరు కిషోర్, రామనాథ యాదవ్, తిమ్మప్ప, క్రిష్టప్ప,పటేల్, అంజినయ్య, ఐకాంత్, మరియు అనేకమంది పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు,యూత్ సంఘాల నాయకులు, మరియు ఎం కొట్టాల సర్పంచ్ రాజశేఖర్, హెచ్ రామాంజనేయులు, సోమన్న,రామయ్య, నాగరాజు, ప్రతాప్, జయరాజు, ఈశ్వరప్ప, మారెన్న, తదితర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు

# శ్రీ! శ్రీ! శ్రీ! భద్రకాళి సమేత వీరభద్ర స్వామి 41వ రోజు ముగింపు పూజ కార్యక్రమం లో దేశ్ పాండే



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా: సదాశివపేట్ మండలం బొబ్బిలిగామా గ్రామంలో శ్రీ! శ్రీ! శ్రీ!భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి సహిత గణపతి సుబ్రహ్మణ్యస్వామి శివలింగ నందీశ్వర నాగుల మరియు ధ్వజస్తం ప్రతిష్ట మహోత్సవం 41 వ రోజు ముగింపు పూజ కార్యక్రమంలో పాల్గొన్న దేశ్ పాండే ఓదెల మాణిక్యరావు సుధాకర్ ప్రశాంత్ బుచ్చయ్య వీరేశం ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్న ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 05 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్

జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కార్ గెలుపుపోందిన సందర్భంగా బుధవారం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామ శివారులో మంజీర నది ఒడ్డున అతి పూరితమైన ప్రసిద్ధి చెందిన శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్న నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి పాల్గొని శ్రీ నల్లపోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదుపరి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి, సిద్దు స్వామి, ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి వారికి అమ్మవారి తీర్థప్రసాదాలు, అందించారు.అనంతరం వారికి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు



కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు

# నివాళులు అర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు మాధవి రెడ్డి



కూసుమంచి వాస్తవ తెలంగాణ: కూసుమంచి మాజీ ఎంపీపీ రామసహాయం వెంకట్ రెడ్డి మాతృమూర్తి రామసహాయం పద్మమ్మ ఇటీవలే మృతిచెందగా ఈ రోజు పోచారంలోని వెంకట్ రెడ్డి గారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, పద్మమ్మ గారికి ఘన నివాళి అర్పించిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి రామసహాయం మాధవి రెడ్డి ఆమె వెంట పాలేరు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అద్దంకి చంద్రయ్య చారి, కోటయ్య చారి వున్నారు,

# పర్యావరణాన్ని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత ఖేడ్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీధర్ మందాని

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 05 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో కోర్టు ఆవరణలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఖేడ్ జూనియర్ సివిల్ జడ్జి మరియు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మోజిస్ట్రేట్ శ్రీధర్ మందాని చేతుల మీదుగా కోర్టు ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింది.అనంతరం ఖేడ్ జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ. పర్యావరణాన్ని కాపాడండి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరూ బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ నర్సారెడ్డి, మరియు సీనియర్ అడ్వకేట్ బోజిరెడ్డి ,డి చంద్రశేఖరరావు సంగమేశ్వర్ రెడ్డి సాయిలు, స్థానిక డీఎస్పీ వెంకట్ రెడ్డి,సిఐ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక



ఎస్ఐలు మరియు బార్ అసోసియేషన్ మెంబర్స్ సంబంధించిన

# ప్రజలారా మీ రుణం తీర్చుకుంటా ఎంపీ రఘురాం రెడ్డి



వాస్తవ తెలంగాణ కూసుమంచి : ఖమ్మం ఎంపీగా భారీ విజయం తర్వాత రఘురాం రెడ్డి ఉభయ జిల్లాల ప్రజలు ఎంతో ఆదరించి..

గొప్ప విజయాన్ని అందించారని, కచ్చితంగా విశేష సేవలతో ప్రజల రుణం తీర్చుకుంటానని కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీగా గెలుపొందిన రామ సహాయం రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం పొన్నేకల్ వద్ద గల కిట్స్ కళాశాలలోని ఓట్ల లెక్కింపు కేంద్ర ఆవరణలో మీడియాతో మాట్లాడారు. జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఎంతో కష్ట పడ్డారని అన్నారు. రాజకీయాలకతీతంగా ప్రజలు తనను ఎంతో విశ్వసించి 4,67,847 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపునిచ్చారని, నిత్యం ప్రజల్లోనే ఉంటూ వారికి సేవ చేసుకుంటానని అన్నారు. వారి కష్టాన్ని ఎప్పుడూ మరువనని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు తన ఈ విజయానికి ఎంతో దోహదపడ్డాయని అన్నారు.

# దశదినకర్మ లో పాల్గొన్న గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



వాస్తవ తెలంగాణ కూసుమంచి :దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ది. 05. 06. 2024 పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామంలో ఇటీవల మరణించిన గూడ బాలకృష్ణ గారి దశ దిన కర్మ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు పాల్గొని,వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు

# సురేష్ శెట్కార్ గెలిచినందుకు ప్రత్యేక పూజలు



పిట్లం వాస్తవ తెలంగాణ న్యూస్: జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి సురేష్ శెట్కార్ గెలిచినందుకు కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్ గల్ మండలం కాటేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం గ్రామంలోని దస్తగీర్ దర్గా వద్దకు వెళ్లి టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మల్లప్ప పటేల్ మాట్లాడుతు కాటెపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి 313మెజార్టీ వచ్చిందని తెలిపారు.మండలంలో కాటేపల్లి నుండి అధిక మెజార్టీ ఇచ్చి ప్రథమ స్థానంలో నిలిచామని తెలిపారు.ఈ మెజార్టీ రావడానికి కష్టపడిన నాయకులకు,కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఎంపి సురేష్ శెట్కార్, ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావ్ ల సహాకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మొహిద్దిన్ పటేల్, మొగులాగౌడ్, రాములు దేశాయ్,హన్మాండ్లు,రాంచందర్,హాజీ,రసూల్ పటేల్,శంకర్, షఫీ పటేల్,క్రాంతి,అశోక్, రవి తదితరులు

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028